# విద్యార్థుల సమగ్ర వికాసమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

**తాళ్లగడ్డ షాబ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం**

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 : గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని తుంగపహాడ్ నుంచి బాబుసాయిపేట వెళ్లే దారిలో రూ.2.కోట్లతో చేపట్టే వంతన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంతకు క్రితం రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తానేదానితండాలో రూ.20 లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవనానికి, అజ్మీరాతండాలో రూ.30 లక్షలతో నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణానికి, బోట్యానాయక్‌తండా నుంచి దుబ్బతండా వరకు రూ.5.40 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.20 లక్షలతో యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.60 లక్షలతో సీసీ రోడ్ల పనులకు, అలాగే రూ.15 లక్షలతో మైనంవారిగూడెం నుంచి తక్కెళ్లపహాడ్ వరకు నిర్మించే రోడ్డుకు, తక్కెళ్లపహాడ్ నుంచి దుబ్బతండా వరకు రూ.90లక్షలతో నిర్మించే రోడ్డు నిర్మాణానికి, సామ్యగానితండాలో రూ.3.15 కోట్లతో నిర్మించ తలపెట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రూ.30 లక్షలతో తడకమళ్ల ఆదర్శనగర్ బ్రిడ్జీ నిర్మాణానికి, తడకమళ్ల నుంచి లింగమంతునిస్వామి గుడి వరకు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధే ఎజెండాగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఏడుకొండలు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, ఎంపీటీసీ సుజాత, సర్పంచులు పాల్గొన్నారు.



తుంగపహాడ్‌లో కాంగ్రెస్, సీపీఎం కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాళ్లగడ్డ షాబ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో బలహీన వర్గాల పిల్లలు అర్థాకలితో పాఠశాలలకు హాజరవుతున్నారని, విద్యార్థుల శారీరక ఎదుగుదలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అధిక పోషకాలతో కూడిన సీఎం అల్పాహార పథకం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అల్పాహార పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నదని దాంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమయ్యే అవకాశం ఉన్నదన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రభుత్వం వసతి గృహాల్లోనూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోనూ నాణ్యత లేని దొడ్డు బియ్యంతో విద్యార్థులకు ఆహారం అందించేదని అది తినలేక విద్యార్థులు పస్తులుండేవారన్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. విద్యార్థుల బాధలను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ వసతి గృహాల్లో, మధ్యాహ్న భోజనంలోనూ, గురుకుల పాఠశాలల్లోనూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన సన్న బియ్యంతో భోజనాలు పెడుతున్నట్లు చెప్పారు. ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఈఓ మాలోతు బాలాజీ నాయక్, రైతు బంధు సమితీ మండల అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, కౌన్సిలర్లు రమేశ్, అశోక్, పౌర సరఫరాల అధికారి నాగేశ్వర్‌రావు, సంజీవరెడ్డి, హెచ్చెం పుల్ల సారయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మిర్యాలగూడ రూరల్ : బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఈ నెల 10న మిర్యాలగూడ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరిశీలించారు. అలాగే వైకుంఠ ధామం, ప్రగతి నివేదిక సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి కేటీఆర్ పర్యటన సజావుగా కొనసాగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- కాంగ్రెస్, సీపీఎం నుంచి 150 మంది బీఆర్‌ఎస్‌లోకి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అండగా ఉండేందుకు వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ కార్యకర్తలు 150 మంది ఫాక్స్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల ఫణికుమార్, బత్తుల లక్ష్మయ్య, మచ్చ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఎమ్మెల్యే సాధరంగా ఆహ్వానించారు. అనుముల నాగయ్య, జానయ్య, భాను, అనీల్, మట్టయ్య, మహేశ్, శ్రీను, హనుమయ్య, విష్ణు, మంగరాజు, లింగరాజు, సుధాకర్ తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితీ మండలాధ్యక్షుడు ఏడుకొండలు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సుజాత, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

- మార్కెట్ చైర్మన్ సంపత్‌కుమార్

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 6 : పత్తి సాగు చేసిన రైతులు తమ పత్తిని సీసీఐకి అమ్మాలంటే బ్యాంక్ ఖాతాకు రైతు ఆధునీకరించిన తన ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలని అవంతీపురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బైరం సంపత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అవంతీపురం మార్కెట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆధార్ అనుసంధానం అయితేనే సీసీఐ సంస్థ పత్తిని కొనుగోలు చేస్తదన్నారు. పత్తికి ప్రభుత్వం క్వింటాకు రూ.7,020గా మద్దతు ధర ప్రకటించిందన్నారు. ఆ ధరకు పత్తిని అమ్మాలంటే తప్పనిసరిగా ఆధార్ అనుసంధానమై ఉండాలని చెప్పారు. లేని పక్షంలో రైతు నుంచి సీసీఐ పత్తిని కొనుగోలు చేయదన్నారు.

## అంగన్‌వాడిలో అక్షరాభ్యాసం

వేములపల్లి, అక్టోబర్ 6 : మండలంలోని శెట్టిపాలెం అంగన్‌వాడీ కేంద్రం-2లో శుక్రవారం చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ నక్క సుభద్ర మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు గల చిరు ధాన్యాలను తీసుకోవాలన్నారు. బిడ్డకు తల్లిపాలను అందించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో విజయ, పల్లవి, కృష్ణవేణి, రేవతి, దివ్య, కల్పన, శ్రీలత పాల్గొన్నారు.



మునుగోడు : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ స్వరూపారాణి



మర్రిగూడలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మోహన్‌రెడ్డి

## బతుకమ్మ చీరెలు పంపిణీ

మునుగోడు, అక్టోబర్ 6 : మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు శుక్రవారం ప్రభుత్వం మహిళలకు అందించిన బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, జడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణీరవిముదిరాజ్ హాజరై చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మతాల పండుగలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉప సర్పంచ్ పందుల పవిత్రాశీను, ఎంపీటీసీలు బొడ్డు శ్రావణీనాగరాజుగౌడ్, ఈద నిర్మలాశరత్‌బాబు, ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, ఎంపీఓ సుమలత, కార్యదర్శి మురళీమోహన్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మహిళల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మర్రిగూడ, శివన్నగూడెం, ఖుదాభక్షిపల్లి, రాజపేటతండా, వట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మహిళలకు ఎంపీపీ, జడ్పీటీసీ బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాల పండుగలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తున్నదన్నారు.



శాలిగౌరారంలో మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ హరిత



మిర్యాలగూడ రూరల్ : చింతపల్లి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరెలు అందజేస్తున్న సర్పంచ్ లలితాసక్రునాయక్



అడవిదేవులపల్లి : కొత్తనందికొండ గ్రామంలో మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బాలూనాయక్



మాడ్గులపల్లి : మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రామచంద్రమ్మ



వేములపల్లి : రావులపెంటలో మహిళలకు బతుకమ్మ చీరెలను అందచేస్తున్న సర్పంచ్ వెంకట్‌రెడ్డి



మాల్ : తీదేడులో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ జితేందర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |